




ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 139
సంచిక : 252
పేజీలు : 3

శనివారం 30 మే, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**టీ మీడియా మే 29,ఖమ్మం:**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6,




7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ -2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు, తరలింపులో జాప్యం ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా మే29, జూలూరుపాడు :**


మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన దిగుబడిని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి నిల్వలను తనిఖీ చేశారు. గత రాత్రి కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో కేంద్రంలో ఉన్న మొక్కజొన్న నిల్వలు తడవకుండా తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ముందస్తుగానే టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఎటువంటి నష్టం వాటిల్లలేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నాణ్యతను, తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు నిల్వ ఉన్నాయని, వీటన్నింటినీ సాయంత్రంలోగా లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసి తరలిస్తామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్ని లారీలలో లోడింగ్ ప్రక్రియ జరిగింది, ఇప్పటివరకు ఎంత మొత్తంలో మొక్కజొన్నను



సురక్షిత ప్రాంతాలకు తరలించారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు నివేదించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జూలూరుపాడు తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రవి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, మార్కెటింగ్, సివిల్ సప్లయ్ శాఖల అధికారులు ఉన్నారు.

## గంగారం తండా గ్రామపంచాయతీ కార్యదర్శిపై ప్రజల ఆగ్రహం

- విధులు పక్కనపెట్టి బార్ షాపులో కార్యదర్శి..!
- ఉదయం 11 గంటలకే మద్యం మత్తులో దర్శనం
- ప్రజల పనులు పెండింగ్



**టీ మీడియా,మే29,సింగరేణి(కారేపల్లి):**

సింగరేణి మండల పరిధిలోని గంగారం తండా గ్రామపంచాయతీ కార్యదర్శి విధి సమయంలోనే బార్ షాపులో మద్యం సేవిస్తూ కనిపించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాల్సిన అధికారి ఉదయం 11 గంటలకే బార్‌లో దర్శనమివ్వడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పింఛన్లు, ధృవపత్రాలు, పన్నులు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తుండగా, కార్యదర్శి మాత్రం బార్ షాపులో కాలక్షేపం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి విధి సమయంలో మద్యం సేవించడం, కార్యాలయానికి సకాలంలో హాజరుకాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని అంటున్నారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వంపై ప్రజల నమ్మకం దెబ్బతింటోందని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, నిజానిజాలు తేల్చి తగిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గంగారం తండా గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రజలకు సేవ చేయాల్సిన అధికారి బార్‌లో ఉంటే, ప్రజల సమస్యలు ఎవరు పరిష్కరిస్తారు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**టీ మీడియా మే29, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో డీసిల్టింగ్ పేరుతో గోదావరి నది గర్భాన్ని ఇష్టారాజ్యంగా భారీ యంత్రాలతో నదీ పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి ఏజెన్సీ నరులను బడా బాబులకు దారా దత్తశీ చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ ఎద్దేవా చేశారు. డీసిల్టు విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని భద్రాచలం - పేరూరు రాష్ట్రీయ రహదారిపై సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోకు తెలుగుదేశం, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా రాష్ట్ర



కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీలో గోదావరి నదిలో ఇసుకను బడా బాబులకు దోచి పెట్టేందుకు సీతారామ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పేరుతో డీసిల్టు విధానం ప్రవేశపెట్టి సర్వే చేపట్టిందన్నారు. పర్యావరణ అనుమతులు లేవంటూ కోర్టునిలుపుదల చేసిన సీతారామ ప్రాజెక్టు పేరుతో ఏజెన్సీ మండలాల్లో గోదావరి నదిలో డీసిల్టు విధానానికి అధికారులు సర్వే చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనుమతుల ముసుగులో భారీ యంత్రాలతో గోదావరి నది నుంచి విచ్చలవిడిగా ఇసుకను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. ఓ పక్క కర్రెగుట్టలు స్వాధీనం చేసుకొని అడవి మొత్తాన్ని ప్రైవేటు పరం చేశారని ఎద్దేవా చేశారు. గోదావరి నదిని విచ్ఛిన్నం చేసి డిసిల్టేషన్ పేరుతో గిరిజన సాగుములను ధ్వంసం చేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. విధ్వంసకర పద్ధతిలో గోదావరి నదిలో డీసిల్టేషన్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ టీబ్యూనల్ ఆదేశాలను గౌరవించాలన్నారు. ములుగు ఏజెన్సీలో డీజిల్టేషన్ విధానం రద్దు చేయకపోతే కలిసివచ్చే పార్టీలు, ప్రజా సంఘాలతో భారీ ఉద్యమం చేపట్టినట్లు హెచ్చరించారు. ఈ ఆందోళనలో కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, దావుద్, పొదిళ్ల చిట్టిబాబు, సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు చిట్టెం ఆదినారాయణ, కుమ్మరి శీను,తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణరావు, ఆత్మకూరు పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలకు నిరసన

**టీ మీడియా ,మే 29,ఖమ్మం :**

ఖమ్మం నగరంలో ఐ యన్ టీ యు సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో ఐ యన్ టీ యు సి నగర అధ్యక్షులు నారాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షతన పెరిగిన పెట్రోల్ , డిజిల్ , గ్యాస్ ధరల కు నిరసనగా కార్యక్రమంచేసారు.స్థానిక కాంగ్రెస్ ఆఫీస్ నుండి బాబు రావు పెట్రోల్ బంక్ మీదుగా భారీ ర్యాలీ గా బయలుదేరి మయూరి సెంటర్ కు చేరుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆటో ని పెట్రోల్ డీజిల్ రేట్లకు నిరసనగా తాళ్లతో లాగుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు




మాట్లాడుతూ గత 15 ఏండ్లలో ఎన్నోసార్లు పెట్రోల్ డీజిల్ రేట్లు పెంచి అంబానీ,అదానీలకు అనుగుణం గా పేద ప్రజల నడ్డివిరిచే ప్రయత్నం చేశారని మండిపడ్డారు వెంటనే కేంద్రం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని లేని పక్షాన నిరసనలను ఉదృతం చేస్తామని తెలిపారు . జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ఐ యన్ టీ యు సి మోటార్ రంగ జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ ఆటో జిల్లా నగర సంఘాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి , తోట సైదులు మరియు ఐ యన్ టీ యు సి నగర ఉపాధ్యక్షులు ఫజల్ సిద్దాల నగేష్ , సెక్రటరీ లు జనార్ధన చారి ,మెహరాజ్, బొడ్డు ఉపేందర్ , యఫ్ సి ఐ రవి నాయకులు ఓ బి సి సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , జిల్లా ఐ యన్ టీ యు సి సెక్రటరీ పోతగాని రమణ కుమార్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రతిభ రెడ్డి , సుగుణ , ఫరీద్ పాలకుర్తినాగేశ్వరరావు ,జోగారావు , ఉమారావు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**టీ మీడియా, మే 29, కురవి:**

మిషన్ భగీరథ కార్మికులు మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటి యు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు.మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతి పత్రం. శుక్రవారం మిషన్ భగీరథ ఐదు మండలా కార్మికులు సిఐటియులో ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఆఫీస్ ముందు కూర్చొని నిరసన తెలియజేశారు. అనంతరం తదుపరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేందర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ... మిషన్ భగీరథ కార్మికులు డిగ్రీలు చదువుకొని ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక చాలీసాలని వేతనం10 వేలకు భగభగమండే ఎండల్లో ప్రజలకు మంచినీళ్లు అందించే కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం జీవో 60 ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం బోనస్ 40 వేల రూపాయలు చొప్పున ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కోరారు అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలి పిఎఫ్ ఈఎస్ఐ హెల్త్ కార్డ్స్ హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు. చిన్నబోయిన రవి. సానం ఉపేందర్. చిన్నబోయిన వీరేందర్. బండారి యకసాయిలు. బానోతు రమేష్. వల్లముల రాజేందర్. వేలం యాకన్న. నారబోయిన విజేందర్. గండమల రాము. గంగరబోయిన రఘు. సిహెచ్ అయన్. కోట శ్రీనివాస్. మార్కం రమేష్. ధారాలాలు. ఐల కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను తగులబెట్టవద్దు :ఎస్ఐ

**టీ మీడియా ,మే 29, ముదిగొండ :**

ముదిగొండ మండల వ్యాప్తంగా మరియు న్యూ లక్ష్మీపురం గ్రామ పరిసరాల్లోని పంట పొలాల్లో వ్యర్థాలకు నిప్పు పెడుతున్న రైతులకు సీఐ మురళీ ఆదేశాలతో స్థానిక ఎస్ఐ హరిత శుక్రవారం ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పించారు. పంట కోతల అనంతరం మిగిలిపోయిన




వ్యర్థాలను తగులబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు, ఎండాకాలంలో మంటలు పక్కనున్న పొలాలకు, గడ్డివాములకు వ్యాపించి భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల భూమిలో ఉండే మిత్రపురుగులు, సూక్ష్మజీవులు నశించి భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యర్థాలను దహనం చేయడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు వీటిని తగులబెట్టడానికి బదులుగా రోటవేటర్ యంత్రాల ద్వారా భూమిలోనే దున్నిస్తే అది ప్రకృతి ఎరువుగా మారి పంటకు ఎంతో మేలు చేస్తుందని ఎస్ఐ సూచించగా, రైతులు సానుకూలంగా స్పందించి ఇకపై పొలాల్లో మంటలు పెట్టబోమని హామీ ఇచ్చారు.

# సర్టిఫికెట్ పోయింది

**టీ మీడియా,మే29,సింగరేణి(కారేపల్లి):**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన చాగంటి సాయి మాన్విత అనే విద్యార్థిని తన పదో తరగతి ఒరిజినల్ మెమోను పోగొట్టుకుంది.విద్యార్థిని తండ్రి చాగంటి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం, మాదారం నుండి కారేపల్లి వైపు ద్విచక్ర



Police - Missing / Lost Documents / Articles Receipt

| | |
|---|---|
| Application Number | 15202905261946562783 |
| Date | 29/05/2026 19:49:37 |
| Service Name | Missing / Lost Documents / Articles |
| SubService Name | Marks Memo |
| Department Name | Police |
| Duration | 7 Working Days |
| Applicant Name | CHAGANTI SAI MANVITHA |
| Payment Reference No | METS8843657 |
| User Charges | 67.80 |
| Gst Charges | 12.20 |
| Payment amount | 180.00 |

వాహనంపై ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పదో తరగతి ఒరిజినల్ మెమో జారిపోయింది.మెమో కోసం పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా ఈ మెమో దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ, సంబంధిత కుటుంబ సభ్యులకు గానీ అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు.విద్యార్థిని భవిష్యత్ విద్యాభ్యాసానికి ఈ ఒరిజినల్ మెమో ఎంతో అవసరమని, దొరికిన వారు సహకరించాలని కోరారు.



# 8వ రోజు వివోఏల నిరసన

**టీ మీడియా మే 29,కూసుమంచి :**

సమస్యల పరిష్కారం కోరుతూ కూసుమంచి కార్యాలయం ముందు చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె కళ్లకు గంతలు కట్టుకొని8 వ రోజు కొనసాగింది. ఉద్యోగులుగా గుర్తించాలి, పదోన్నతి కల్పించాలి, ట్యాబులు అందజేయాలి అంటూ వివోఏలు పెద్ద పెట్టున నినాదాలు . ఈ సందర్భంగా అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడరు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కూసుమంచి తహసిల్దార్ సైదయ్య ఎంపీడీవో జస్వంత్ కుమార్ లకు వి ఓ ఏ లు అందజేశారు. ఈ నిరవధిక సమ్మెలో కూసుమంచి మండల కమిటీ ఉపాధ్యక్షురాలు దోమల రజిని, ప్రధాన కార్యదర్శి లోడిగా మంగతాయి, సహాయ కార్యదర్శి ఎస్.కె నసీమా, కోశాధికారి గోపే ప్రమీల, వి వో ఏ లు ఎస్ నాగమణి, ప్రసన్న లక్ష్మి, బి స్వరూప, ఐ జయమ్మ, కే రమణ, వి అరుణ , అనురాధ, జి మణి , కే వినోద ,రమాదేవి, ఉషారాణి , కే వెంకటరమణ, విజయ, మహాలక్ష్మి ,కె నాగమణి ,శ్రీదేవి, కన్య బోయిన రేణుక ,నాగమణి, మంజుల, కే పావని, విజయ, బొంత కల్పన, కొత్త జ్యోతి ,నీలమ్మ , పద్మ , బుజ్జి , కమల , లలిత , లావణ్య , తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ

**టీ మీడియా మే 29 ముదిగొండ :**

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన భారీ అగ్నిప్రమాద స్థలాన్ని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (రా×) హరిత సిఐ మురళీ ఆదేశాలతో న్యూ లక్ష్మీపురంలో నిప్పు పెట్టిన ప్రమాద ఘటన స్థలాన్ని



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును, నష్టపోయిన ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట వ్యర్థాలకు నిప్పు పెట్టిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఈ సందర్భంగా నష్టపోయిన బాధితులకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పూర్తి విచారణ అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.



## జీఎం బత్తుల శ్రీనివాసరావుకి సన్మానం

**టీ మీడియా,మే29,కొత్తగూడెం :**

మే 31వ తేదీన పదవీ విరమణ పొందనున్న జీఎం (సీఎంసీ) శ్రీ బత్తుల శ్రీనివాసరావు కు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెమ్ రాజు కార్యలయం లో ,సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు మాట్లాడుతూ, బత్తుల శ్రీనివాసరావు , సింగరేణి సంస్థలో 33 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ, సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని , సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, సంస్థకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు.అనంతరం బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ, పీవీకే--5 ఇంక్లైన్‌లో పనిచేసిన రోజులను స్మరించుకున్నారు. సింగరేణి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో సేవలందించడం తనకు గౌరవప్రదమైన అనుభవమని పేర్కొన్నారు. తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులు, కార్మికులు, ఉద్యోగులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ అనంతరం , ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం కోటిరెడ్డి , ఏజీఎం (ఫైనాన్స్) బీబత్స , వీకేసీఎం (సిఎంఓఏఐ) ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా /ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు , ఏజీఎం (సివిల్) రామకృష్ణ , పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , ఎస్ఈ (ఈఅండ్ఎం) అజ్మీర శ్రీనివాస్ , ఎస్ఈ నాగభూషణం , (సిఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్ , ఏరియా సెక్యూరిటి అధికారి అభిలాష్ , సీనియర్ పీవో ఎం.మురళీ , ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గాలి వాన బీభత్సం.. ఆరు ఇండ్లు నేలమట్టం?

**టీ మీడియా మే29, జూలూరుపాడు :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం గుండ్లరేవు పంచాయతీ పరిధిలోని రాంపురం గ్రామంలో గురువారం రాత్రి గాలివాన తీవ్ర బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయి బలమైన ఈదురుగాలులు వీచడంతో గ్రామంలోని ఆరు ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. రేకుల షెడ్లతో నిర్మించుకున్న ఇళ్లపై కప్పులు గాల్లోకి లేచిపోయి, ఇళ్లలోని నిత్యావసర వస్తువులు, సామగ్రి పూర్తిగా ధ్వంసమయ్యాయి. గ్రామానికి చెందిన కొర్ర ఝాన్సీ, బానోత్ రామకృష్ణ, మాలోత్ చందులాల్, భానోత్ మంగీత, ఆంగోతు సైదులు, ఆంగోతు నరేష్‌కు చెందిన నివాసాలు ప్రకృతి వైపరీత్యానికి గురై సర్వస్వం కోల్పోగా, వీటితో పాటు మరో పది ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు.సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయి పరిశీలించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, నష్ట తీవ్రతను అంచనా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఆరు ఇళ్లు పూర్తిగా, మరో పది ఇళ్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు ప్రాథమికంగా గుర్తించామని, తక్షణమే పంచనామా నిర్వహించి నష్ట పరిహారం కోసం ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐతో పాటు జీపీఓ చాంద్ మీరా, స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.



## లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

- హెచ్.టి సాగు నిషేధం
- మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్

**టీ మీడియా,మే29,సింగరేణి(కారేపల్లి):**
వరి,మొక్కజొన్న, ప్రత్తి పంటల కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చరాదని మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ రైతులకు సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని ఆరోగ్యకరమైన సూక్ష్మజీవులు,పోషకాలు నశించి నేల సారవంతత తగ్గిపోతుందని తెలిపారు.అంతేకాకుండా వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.పంట అవశేషాలను రోటోవేటర్ ద్వారా భూమిలో కలియదున్నడం వల్ల సేంద్రీయ కర్బనం పెరిగి పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని చెప్పారు.రైతులు వేసవి కాలంలో లోతుగా దుక్కులు దున్నుకోవడం ద్వారా చీడపీడల ఉద్ధృతి తగ్గుతుందని వివరించారు.భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తాలని, తేమ లేకుండా విత్తితే మొలక శాతం తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు.పర్యావరణానికి,మానవ ఆరోగ్యానికి హానికరమైన హెచ్‌టీ ప్రత్తి విత్తనాలను ఉపయోగించరాదని సూచించారు.రైతులు లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని,గ్రామాల్లో తిరుగుతూ విక్రయించే వ్యక్తుల వద్ద నుంచి విత్తనాలు తీసుకోవద్దని తెలిపారు.విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ) వద్ద రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, యూరియా పంపిణీకి సంబంధించిన సమాచారాన్ని అందుకునేందుకు ఫోన్ నంబర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగాకృషి చేయాలి

- గంజాయి హాట్ స్పాట్స్‌లపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**టీ మీడియా మే 29, భద్రాద్రి కొత్త గూడెం:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానితులకు గంజాయి రాపిడ్ కిట్ ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని దానిలో పాజిటివ్ వచ్చినట్లయితే చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన భాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వడదెబ్బతో వ్యక్తి మృతి

**టీ మీడియా మే29, బూర్గంపహాడ్ :**
వడదెబ్బకు వ్యక్తి మృతిచెందిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన యారం చిన్న సుబ్బారెడ్డి (46) వృత్తి రీత్యా తాపీ మేస్త్రి. గురువారం పనికి వెళ్లి వచ్చిన తర్వాత ఎండ వేడిమికి తట్టుకోలేక డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం భద్రాచలంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడే మరో వైద్యశాలకు తరలించారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆరోగ్యం విషమించి చనిపోయాడు. ఎండ తీవ్రతను తట్టుకోలేక ఇప్పటికే మండలంలో పలువురు వడదెబ్బతో మృతిచెందారు. తాజాగా మోరంపల్లి బంజర కు చెందిన చిన్న సుబ్బారెడ్డి మృతితో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**టీ మీడియా,మే29,పాల్వంచ రూరల్:**
పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాండురంగాపురం గ్రామానికి సమీపంలో ఉన్న పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. 7 పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు ఇందులో 2 ప్రభుత్వ ఉద్యోగులు, 1 న్యాయవాది ఉన్నట్లుగా సమాచారం. వారి వద్ద నుండి రూ 26 వేల 40, 3 ద్విచక్ర వాహనాలను, 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పాల్వంచ రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలపడం జరిగింది.

## పోలీసుల విధులకు ఆటంకం

- 15 మందిపై కేసు నమోదు

**టీ మీడియా మే 29 ముదిగొండ :**
న్యూ లక్ష్మీపురం గ్రామంలో గురువారం (మే 28) జరిగిన అగ్ని ప్రమాదం కేసు దర్యాప్తును అడ్డుకుంటూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. అగ్ని ప్రమాదానికి గురైన బాధితులు తమకు ఆస్తి నష్టం జరిగిందని, తక్షణమే నష్టపరిహారం చెల్లించాలంటూ ఎలాంటి అనుమతులు లేకుండా ఉదయం 10 గంటల ప్రాంతంలో న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ ఆందోళన కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకుని అక్కడికి చేరుకున్న పోలీసుల విధులను అడ్డుకుంటూ, శాంతిభద్రతల సమస్య తలెత్తేలా కొందరు ప్రవర్తించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించిన మహమ్మద్ ఖాసిం బాబు, పెరుమాళ్ళ వెంకట్రామయ్య, కోరట్ల శివ, భట్టు బసవయ్య, ఎస్కే పాషా, బండ్ల నరసింహారావు, గుండెల పెద్ద వెంకటేశ్వర్లు, గట్టు ఎల్లయ్య, నానబాల కిరణ్, అబ్దుల్ అహ్మద్, కంచాల లక్ష్మణ్, పరిటాల చిన్న లింగమ్మ, బత్తుల చిన్న బాలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, యాలగందుల సాయిబాబుతో పాటు మరికొందరిపై కేసు నమోదైంది.స్థానిక ఇన్స్పెక్టర్ మురళి గారి ఆదేశాల మేరకు ఎస్ ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు.



## పెనగడపలో వడదెబ్బతో వడ్రంగి మృతి

**టీ మీడియా,మే29,చుంచుపల్లి :**
తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఓ వడ్రంగి మృతి చెందిన ఘటన చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలకు ప్రకారం.. గ్రామానికి చెందిన కళ్లకూరి వెంకట్రావు (62) వడ్రంగి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. గురువారం మధ్యాహ్నం ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. వెంకట్రావుకు భార్య, ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె ఉంది.